

ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గోపాల్, జైసింహ, సురేందర్ తదితరులు






పోటీల్లో ప్రథమ విజేతకు బహుమతులు అందజేస్తున్న అతిథులు, ద్వితీయ బహుమతి విజేత సంజు, తృతీయ బహుమతి అనీషా

భువిపై హరివిల్లు

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన



ముగ్గును పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు



ముగ్గుల పోటీ విజేతలతో ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ జి.రచనశ్రీ, నాయకులు, ఆంధ్రజ్యోతి బృందం



ముగ్గు వేస్తున్న యువతి

ముషీరాబాద్ జోన్‌బృందం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహించిన సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా(ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సహకారంతో ముత్యాల ముగ్గుల పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీలు బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ ప్రధానకార్యదర్శి కె.సురేందర్, అనురాధ దంపతుల సహాయంతో ఆదివారం విద్యానగర్ అచ్యుత్‌రెడ్డి మార్గ్‌లో జరిగాయి. ఈ పోటీల్లో 92 మంది మహిళలు, యువతులు పోటాపోటీగా రంగురంగుల ముగ్గులు వేశారు. సంక్రాంతి పండగ ఉట్టిపడేలా బొగ్గమ్మలు, చెరుకుగడలు, గంగిరెద్దులు, పతంగులు, నారదముని, వెన్నకొండలు తదితర దేవతామూర్తుల ప్రతిమలు, పూలతో ముగ్గులను అలంకరించారు. నింగిలోని చుక్కలు మగువల చేతుల్లోంచి జారి భువిపై హరివిల్లులా ముగ్గులను అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్, కార్పొరేటర్ జి.రచనశ్రీ తదితరులు హాజరై, ముగ్గులను పరిశీలించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.6వేలు, ద్వితీయ బహుమతి రూ.4 వేలు, తృతీయ బహుమతి రూ.3 వేలతోపాటు నాలుగు కన్సోలేషన్ ప్రైజ్‌లను అందజేశారు. అంబర్‌నగర్‌కు చెందిన ఎన్.సరిత వేసిన ముగ్గు బాగుండడంతో ఆమెకు కన్సోలేషన్ బహుమతి అందజేశారు. అలాగే ఆసక్తితో ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.



న్యాయనిర్ణేతలు ఈ ముత్యాల ముగ్గుల పోటీల్లో విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బాషా, ఆంధ్రజ్యోతి చిక్కడపల్లి జోన్ ఇన్‌చార్జి బొల్లం శ్రీనివాస్, విలేకర్లు కనకరాజ్, సతీష్, జె.పుండరిచారి, బాలకృష్ణ, సురేష్‌కుమార్, హన్సరాజ్, ఫొటోగ్రాఫర్ రహీం, యాడ్స్ జోన్ ఇన్‌చార్జి అంజిరెడ్డి, సర్క్యులేషన్ జోన్ ఇన్‌చార్జి శ్రీకాంత్, తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య, బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ మాజీ అధ్యక్షుడు సాయికృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ఆర్.నరేష్, సీనియర్ నాయకుడు బాబు, వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, హరీష్, టైలర్ శ్రీనివాస్, నేత శ్రీనివాస్, అజయ్ ముదిరాజ్, రాకేష్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, జెల్ల భిక్షపతి, ముచ్చకూర్తి ప్రభాకర్, గురుదీప్ సింగ్, ఖలీం కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, కాలనీవాసులు పవన్, బబ్లూ, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి క్యాలెండర్‌ను అతిథులు ఆవిష్కరించారు. ముత్యాల ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా న్యాయవాది విజయలక్ష్మి, కె.అనురాధ, జెల్ల మాధవి, మాధవియాదవ్, పుష్ప, ప్రియాంక, అనూష వ్యవహరించారు.

మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్న ఆంధ్రజ్యోతి - ఏబీఎన్

మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేసేందుకు ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ప్రతియేటా ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నేటి యాంత్రిక యుగంలో అంతరించిపోతున్న మన సంస్కృతిని ఆంధ్రజ్యోతి కాపాడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి రూ.6 వేల నగదును అంబర్‌పేట డీడీకాలనీకి చెందిన గృహిణి భవానీశ్రీనివాస్, ఆంధ్ర మహిళ సభ కాలేజీలో డిగ్రీఫైనల్ ఇయర్ విద్యార్థిని సంజుకు రూ.4 వేల నగదును (ద్వితీయ బహుమతి), రాంనగర్‌కు చెందిన గృహిణి బి.అనీషాకు రూ.3వేల నగదు (తృతీయబహుమతి) ప్రదానం చేశారు. ప్రోత్సాహకరమైన బహుమతులు విద్యానగర్‌కు చెందిన కె.మౌనిక, రాంనగర్‌కు చెందిన ఐ.వనజ, చిక్కడపల్లికి చెందిన ఇ.మౌనిక, విద్యానగర్‌కు చెందిన లతకు ప్రదానం చేశారు.

మహిళలను ప్రోత్సాహిస్తున్న ఆంధ్రజ్యోతి



ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలను నిర్వహిస్తూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించడం అభినందనీయం. ఉత్కృష్టమైన మన సంస్కృతిని పరిరక్షించాల్సిన అవసరం ఉంది. ఈ ముత్యాల ముగ్గుల పోటీలో మొదటి బహుమతి రావడం తనకు చాలా సంతోషంగా ఉంది. - భవానీశ్రీనివాస్

ప్రతి ఒక్కరూ సేవకు అంకితం కావాలి



ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్వామి విశ్వాత్మానంద తదితరులు

కవాడిగూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి జీవిలో శివుడు ఉన్నాడని భావిస్తూ సేవకు అంకితం కావాలని బనారస్ రామకృష్ణ అద్వైత్వ ఆశ్రమ అధ్యక్షుడు స్వామి విశ్వాత్మనంద అన్నారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని రామకృష్ణమఠంలో ఆధునికీకరించిన స్వామి వివేకానంద ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవతో వ్యక్తి గతంగా సామాజికంగా దైవత్వాన్ని సాధించేలా రామకృష్ణ మఠం, మిషన్‌సేవలు కొనసాగుతున్నాయని కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని హెచ్‌ఆర్ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ సభ్యుడు డాక్టర్ బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ, సేవ ఎలా చేయాలో వివేకానంద ఆరోగ్య కేంద్రాన్ని చూస్తే స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద, రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి జ్ఞానదానంద, ఆరోగ్య భారతి వ్యవస్థాపకులు డాక్టర్ సురేందర్‌రెడ్డి, ఆర్య జనని ఇన్‌చార్జి డాక్టర్ అనుపమరెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన

కవాడిగూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): దళిత ప్రధానోపాధ్యాయుడిని అవమానించిన నిందితులను కఠినంగా శిక్షించాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం డీబీఎఫ్ ఆధ్వర్యంలో లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, నాయకులు ఉమక్క, శారద, చిత్ర, చంద్రకళ, పి మహేష్ హేమ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ముషీరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్‌జాన్ పేర్కొన్నారు. ఆదివారం ముషీరాబాద్ డివిజన్‌లోని రామాలయం వీధిలో గల బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ ఫీస్ట్ వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన దీపక్‌జాన్ ఆత్మీయవిందును ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రియానవీన్‌గౌడ్, రెవరెండ్ డాక్టర్ వై.జాన్ శరత్ బాబు, రెవరెండ్ డేవిడ్‌రాజ్, బాప్టిస్ట్ చర్చి అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మానియేల్, ఐజాక్, కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు జయకుమార్ పాల్గొన్నారు.

కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లకుంట, ఆంధ్రజ్యోతి: నల్లకుంట డివిజన్ కురుమ సంఘం అధ్యక్షుడు ఎ.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం కార్పొరేటర్ యాకర అమృత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రావణ్‌కుమార్, గౌరీశంకర్, నాయకులు డాక్టర్ ఆవుల రామచంద్రపద్మ, రావుల సుధాకర్, రమ్య, శిరీష, అనురాధ, హేమంత్‌కుమార్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. -

మతసామరస్యానికి ప్రతీక గ్యార్వీ ఉత్సవాలు

ముషీరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గ్యార్వీ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని బీఆర్ఎస్ నగర నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని రంగానగర్‌లో గల ఆశీర్‌ఖానాలో గ్యార్వీ ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు ఆశీర్ ఖానా దర్గాలో సాదర్‌ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముప్పిడి నర్సింగ్‌రావు, గోరేభాయ్, ఆసీఫ్, లడ్డూ, రహమత్, యూసూఫ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి : వీహెచ్



మాజీ ఎంపీ వీహెచ్‌ను శాలువతో సత్కరిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

బర్కత్‌పుర, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తా వద్ద 13 ఫీట్ల డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు అందరూ సహకరించాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు కోరారు. ఆదివారం డాక్టర్ అంబేడ్కర్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వీహెచ్‌ను శాలువతో సత్కరించారు. అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నందుకు ఈ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణ, కుంకుమ బలరాం, రాగుల బలరాజ్, కుంకుమ శివకుమార్, కుంకుమ నరేందర్, కోటం అనిల్ కుమార్, నూనె శ్రీనివాస్, నిమ్మగడ్డ ధన్‌రాజ్, ఎస్.ప్రేమ్ కుమార్, కె.కిషన్‌రావు, పి.అశోక్‌కుమార్, ఎం.వెంకటేష్, ఆసీఫ్, కె.యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలు అభినందనీయం

రాంనగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను సీఎం రేవంత్‌రెడ్డి యేడాది పాలనలో అమలుకు తీసుకురావడం అభినందనీయం అని ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌అంబర్‌పేటలోని మాజీ ఎంపీ వి.హనుమంతరావు నివాసానికి వచ్చి ఆయనను కలిశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు జగదీశ్వర్‌రావు, ఆఫ్సర్ యూసుఫ్, రాజేష్ అగర్వాల్, ఉదయ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఫైల్‌నేమ్ 5ఎంఎస్‌ఆర్‌డి2జి

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



అవార్డు ప్రదానం చేస్తున్న అతిథులు

చిక్కడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): దేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. సూర్యాపేట జిల్లాకు చెందిన హోప్ స్వచ్ఛందసంస్థ సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయగానసభలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 62 మందికి సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ జాతీయ అవార్డులను ప్రదానం చేశారు. తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్, దైవజ్ఞశర్మ, మండ్ల శోభారాణి, సినీనటుడు మాణిక్, నిర్వాహకులు దైద వెంకన్న, అనిత, రమేష్‌కుమార్, అనిల్‌కుమార్, సునిల్, విజయ్, ప్రవీణ్, మల్లేష్, శ్రీనివాసరావు, పేరయ్య, భద్రయ్య పాల్గొన్నారు.

పరుగుల వీరుడు.. ప్రపంచ రికార్డు



స్వామిని అభినందిస్తున్న బీఎస్‌ఎన్‌ఎల్ సీజీఎం, సీనియర్ జీఎం

చిక్కడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లికి చెందిన బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి, జూనియర్ టెలికాం ఆఫీసర్ చినపాక స్వామి ప్రపంచ రికార్డు సాధించారు. వేయి రోజులు ఆగకుండా ప్రతి రోజూ కనీసం గరిష్ఠంగా 60 కిలోమీటర్లు పరుగు తీసి 9,200 కిలోమీటర్లు పూర్తిచేసి, ప్రపంచరికార్డు సాధించారు. ఇంటర్నేషనల్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. దీంతో ఆయన కుటుంబసభ్యులు, తోటి బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ఆదివారం నాంపల్లిలోని బీఎస్ఎన్ఎల్ ప్రధాన కార్యాలయంలో ఆయనను సన్మానించారు. బీఎస్ఎన్ఎల్ సీజీఎం జి.రత్నకుమార్, సీనియర్ జీఎం మహేంద్ర బీ రావు తదితరులు పాల్గొన్నారు.

టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర కన్వీనర్‌గా పద్మ

చిక్కడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మికసంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా కొప్పు పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చిక్కడపల్లిలోని రాష్ట్ర సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో కొప్పు పద్మను సభ్యులు ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. కోకన్వీనర్‌గా బాలమణి, లక్ష్మిలతో పాటు మొత్తం 21 మందిని కమిటీ సభ్యులుగా నియమితులైనట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ వివరించారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

చిక్కపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని రాష్ట్ర కార్మికశాఖ కనీస వేతనాల సలహామండలి నూతన డైరెక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి కార్మికశాఖ కనీస వేతనాల సలహామండలి డైరెక్టర్‌గా నియమితులు అయ్యారు. దీంతో ఆయనను డివిజన్‌లోని జవహర్‌నగర్ ఎస్‌ఆర్‌టీ క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షుడు గుర్రం శంకర్, డివిజన్ కాంగ్రెస్, పీఆర్‌పీ కంటెస్టెడ్ కార్పొరేటర్ గుర్రం చంద్రకళశంకర్ సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నేతలు భూకాల కృష్ణయాదవ్, మట్టి శ్రీనివాస్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో అట్టడుగు వర్గాలకు న్యాయం: ఎంఎంఎఫ్

రాంనగర్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణతో అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షుడు ఆరేపల్లి రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాదిగ మేధావుల ఫోరం(ఎంఎంఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లెల వీరస్వామి, డాక్టర్ చీమ శ్రీనివాస్, సామర్ల కిరణ్, ఎ.సాయిబాబా. నర్సింగ్‌రావు, నర్సయ్య, రాజు, రాంబాబు, యాదయ్య, నర్సింహ, సునీత భాస్కర్, గౌతంరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే

ముషీరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కాలనీసంఘాలు వ్యాపారులు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం ముషీరాబాద్ డివిజన్ ఎంసీహెచ్ కాలనీలోని జీహెచ్ఎంసీ పార్కులో ప్రజల సౌకర్యార్థం దాతలు సత్తయ్య, గోపమ్మ దంపతులు 8 సిమెంటు కుర్చీలను వితరణ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దాతలను సన్మానించారు.

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం




మహేష్‌గౌడ్‌కు శుభాకాంక్షలు చెబుతున్న ట్రస్టు నేతలు

చిక్కడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ తెలంగాణ ఛైర్మన్ జెరిపేటి సత్యనారాయణరాజు, వైస్ ఛైర్మన్ ఎత్తరి అంతయ్య తదితరులు ఆదివారం మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ వడ్డెర్ల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు సంపంగి నాగన్న, చిన్న రాజన్న తదితరులు పాల్గొని మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్, హైదరాబాద్ సిటీ-1 పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈలు నాగేశ్వరరావు, వినోద్‌కుమార్ తెలిపారు. 6 నెంబర్ 11కేవీ ఫీడర్ పరిధిలోని గోల్నాక చర్చి తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 12.30, ఆర్కే. మఠ్, కూచిపూడి పరిధిలోని అరవింద్‌నగర్, గణేష్‌టెంపుల్, న్యూఎస్‌బిహెచ్ కాలనీ, శివప్యాలెస్, జిందాతిలిస్మాత్ పరిధిలోని శంకర్‌నగర్ తదితర ప్రాంతాల్లో 12నుంచి మధ్యాహ్నం 1.30, సాయిమధురానగర్ పరిధిలోని బతుకమ్మకుంట తదితర ప్రాంతాల్లో 2.30 గంటల నుంచి సాయంత్రం 4 వరకు, దోమలగూడ, అంజయ్యభవన్ పరిధిలోని ఈసేవ, కార్మిక కమిషనరేట్, హనుమాన్ టెంపుల్ తదితర ప్రాంతాల్లో 2 నుంచి 5, పటేల్‌నగర్ పరిధిలోని అంబేద్కర్‌నగర్ తదితర ప్రాంతాల్లో 3.30 నుంచి 5 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

దళితమోర్చా నేత క్షీర సాగర్‌కు మాతృ వియోగం



నీలమ్మ (ఫైల్)

బర్కత్‌పుర, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): బీజేపీ సెంట్రల్ జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి క్షీర సాగర్‌కు మాతృ వియోగం కలిగింది. కాచిగూడ డివిజన్ చప్పల్‌బజార్‌లోని ఆయన నివాసంలో తల్లి నీలమ్మ (92) తీవ్ర అనారోగ్యానికి గురై ఆదివారం మృతి చెందింది. ఆమె మరణ వార్త తెలిసిన వెంటనే కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ నీలమ్మ భౌతిక కాయంపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. క్షీర సాగర్ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీజేపీ నేతలు సుభాష్‌పటేల్, నందకిషోర్‌యాదవ్, చిట్టి శ్రీధర్, శ్యామ్‌రాజ్, ఎడెల్లి అజయ్‌కుమార్, మహేష్, పంకజ్, సంతోష్ తదితరులు కూడా నివాళులర్పించారు.నీలమ్మ అంత్యక్రియలను సోమవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

రైలు ప్రయాణికుడి బంగారు రింగ్, నగదు చోరీ

బర్కత్‌పుర, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : రైలు ప్రయాణికుడి బంగారు రింగ్, నగదును దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... నిజాంపేటకు చెందిన ఆచార్యులు నాగర్‌సోల్‌లో కాచిగూడకు రావడానికి అజంతా ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. బాసర వద్ద బ్యాగులో ఉన్న పర్సు కనిపించలేదు. దానిలో 8 గ్రాముల గోల్డ్ రింగు, రూ.9 వేల నగదు, ఏటీఎం, డెబిట్ కార్డులు ఉన్నాయి. ఆదివారం ఆచార్యులు కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.